

వినుకొండకు వచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న ఎమ్మెల్యే కాసు

క్లుప్తంగా

225 మందికి జగనన్న చేదోడు



ఎంపీడీఓ షేక్ గౌసియాబేగం

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 225 మందికి జగనన్న చేదోడు పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ఎంపీడీఓ షేక్ గౌసియాబేగం అన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో చేతి వృత్తులు చేసుకునే రజక, నాయిబ్రాహ్మణ, దర్జీలకు వరుసగా మూడవ సంవత్సరం కూడా రాష్ట్ర ప్రభుత్వం జగనన్నచేదోడు పథకాన్ని అందచేస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన ఒక్కొక్క లబ్ధిదారునికి రూ. 10 వేల చొప్పున వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మొత్తం 225 మందికి రూ. 22.50 లక్షలు అందచేస్తున్నట్లు వెల్లడించారు. మంజూరైన నగదుతో లబ్ధిదారులు వారి ఆర్థిక ప్రయోజనాలను అభివృద్ధి చేసుకోవాలని ఆమె కోరారు.

ప్రణాళికాబద్ధంగా చదవాలి

● ఇంచార్జి ఎంఈఓ అధికారి ప్రసాద్

గురజాల : ప్రణాళికబద్ధంగా ప్రతి ఒక్క విద్యార్థి చదవాలని ఇంచార్జి మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ సూచించారు. ఆయన తన కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధించేందుకు ఒక ప్రణాళిక పద్ధతిలో చదవాలన్నారు. ఇష్టపడి చదివితే విషయం అర్థం అవుతుందని పరీక్షలంటే భయం పోవాలని , నేను పరీక్ష రాయగలను అనే గట్టి నమ్మకంతో పరీక్షకు హాజరుకావాలన్నారు. విజయం సాధించాలనే పట్టుదల ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. ప్రతి విద్యార్థిలో నేర్చుకోవాలనే తపన ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన అందించడం జరుగుతుందన్నారు.

బాలిక కుటుంబానికి న్యాయం చేయాలి నిరసన

పిడుగురాళ్ల : గత మూడు నెలల క్రితం మాచర్ల ఏడవ మైలు గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాల ఎస్సీ మైనర్ బాలికపై అత్యాచారం జరిపిన యుద్ధనపూడి శ్రీనివాసరావు యొక్క కుల ధృవీకరణ, స్థానికత, వంశావళిపై సమగ్ర విచారణ చేపట్టి, అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, భ్రుణ హత్య నేరము నమోదు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాలికపై అత్యాచారం చేసి కేసుపై జైలుకు వెళ్లి బైలుపై తిరిగి వచ్చి కుటుంబ సభ్యులను కేసు వెనక్కి తీసుకోవాలని వేదిస్తున్నాడని, గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా ఆ కుటుంబాన్ని చిత్ర హింసలకు గురి చేస్తున్నాడని, మాచర్ల పట్టణంలో అతనిపై మొదట ఫోక్సో చట్టం కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఆ కుటుంబానికి న్యాయం చేయాలంటూ తహసీల్దార్ కేవీ చక్రవర్తికి వినతి పత్రం అందజేశారు. క్యాక్రమంలో ఎంసీపీఐ రాష్ట్ర నాయకులు పి. అబ్రహం లింకన్, పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, ఎంసీపీఐ జిల్లా అధ్యక్షులు ఓర్సు కృష్ణ, సీపీఐ కృష్ణా నాయక్, సీపీఎం బుంగా నాగేశ్వరరావు, సీపీఎం బత్తుల వెంకటేశ్వర్లు, ఆర్‌టీఐ కుమార్, దళిత నాయకులు డేగల అబ్రహం, ఎంఆర్‌పీఎస్ ఇశ్రాయేలు, నాగేశ్వరరావు, వైసీపీ సంతోషరావు, మహిళా సమైఖ్య సభ్యులు పి. సుజాత, కోటేశ్వరమ్మ, మరియమ్మ, దీనమ్మ ఉన్నారు.

బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతి

పిడుగురాళ్ల : మహాత్మగాంధీ వర్ధంతి సందర్బంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల ఆధ్వర్యంలో పట్టణంలోని ఐలాండ్ సెంటర్ వద్ద ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లను కలిసి పట్టణంలో మహాత్మ గాంధీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు తంగుటూరి సతీష్, సెక్రటరీ గుండా నారాయణ, ట్రెజరర్ ఆముదాల చిన గంగాధర్ రావు, వైస్ ప్రెసిడెంట్ కోడూరి శంకర్, కొత్త కాశీ విశ్వనాథం, మధుసూదనాచారి, ఆవుల జనార్ధన్, దీకొండ వెంకటస్వామి, యడవల్లి ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మహిళకు సంక్షేమ కరదీపిక అందజేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారెంపూడి: పార్టీలు, కులాలు చూడకుండా ప్రతి గడపకు సంక్షేమాన్ని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమని, గతంలో కొనసాగిన వివక్షను తుడిచి వేసి అందరికి సంక్షేమాన్ని అందిస్తున్న ఘనతతో పాటు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ప్రతి పేద గుండెకు భరోసా వచ్చిందని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని చింతపల్లి గ్రామంలో నాలుగవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ పీఆర్కే సోమవారం రాత్రి నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పీఆర్కేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని ఎమ్మెల్యే పీఆర్కే వారికి వివరిస్తుంటే చాలా మంది తమ పిల్లలు ఈ రోజు రూపాయి ఖర్చు లేకుండా చదువుకుంటున్నారని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే ఏదో ఒక పథకం తమను ఆదుకుంటోందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. మీకు ఏ ఇబ్బంది రాకూడదనే ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారని, మీకు అందిస్తున్న సంక్షేమ పథకాలు చూచి కొందరు కుళ్లుకుంటున్నారని ప్రభుత్వానికి మంచి పేరు రాకుండా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మీకు మేము అండగా ఉన్నామయ్యా.. అంటూ లబ్ధిదారులు ఎమ్మెల్యే పీఆర్కేను భరోసా నిచ్చి ఆశీర్వదించారు. తమ జీవిత అవసరాలు తీరడంతో పాటు పిల్లలు హాయిగా చదువుకుంటున్నారని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో లబ్ధిదారులు కొందరే ఉండేవారని ఇప్పుడు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రైతు భరోసాతో అన్ని పథకాలను అందరికి అందిస్తున్నామన్నారు. గ్రామ సర్పంచ్ ఉన్నం శ్రీనివాసరావు, ఎంపీటీసీ వేంపోగు నిర్మల అచ్యుతరావు, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ బి శ్రీనివాసరెడ్డి, ఇతర మండల స్థాయి అధికారులు, నర్సరావుపేట పార్లమెంటు జిల్లా పార్టీ కార్యదర్శి పంగులూరి రామకృష్ణయ్య, మాజీ ఎంపీపీ పంగులూరి చినవెంకటనర్సయ్య, బొల్నేడి అమర్, షేక్ అక్బర్, ఉన్నం శంకర్, గంటా వీరయ్య, చిరుమామిళ్ల నరసింహారావు, గుండ్లకుంట రామారావు, మండల, కారెంపూడి పట్టణ పార్టీ అధ్యక్షులు కొంగర సుబ్రమణ్యం, బొమ్మిన అల్లయ్య, మండల యూత్ అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, కారెంపూడి సర్పంచ్ రమావత్తు ప్రమీలాభాయితే జానాయక్, ఉప సర్పంచ్ సూరె అంకారావు, పాతూరి రామిరెడ్డి, అలుగునూరి అమరయ్య, సూరె చెంచారావు, లంకా నాగేశ్వరరావు, మోషెయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



లబ్ధిదారులకు పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మాచవరం: ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ లక్ష్యమని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని గంగిరెడ్డిపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముందుగా ఎస్సీ కాలనీకి వెళ్లే సీసీ రోడ్డును, రూ.10 లక్షలతో చేపట్టిన చర్చి నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని, పలు సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ పాలన సమయంలో గ్రామంలో ఇంటింటికీ వైఎస్సార్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు టీడీపీ నాయకులు అల్లర్లు సృష్టించారని అన్యాయంగా, అక్రమంగా అనేక మంది వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి అనేక ఇబ్బందులకు గురి చేసారన్నారు. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, అరాచకాలు రాజ్యమేలాయన్నారు. నేడు అందుకు భిన్నంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమ పాలనకు, గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తూ ప్రజా మన్ననలు పొందుతుందన్నారు. గ్రామంలో పలు పథకాల ద్వారా ఇప్పటికే రూ.1కోటి 50 లక్షల నిధులతో గ్రామంలో సీసీ రోడ్లు, గ్రామ సచివాలయం, వెల్‌నెస్ సెంటర్, కమ్యూనిటీ హాల్, తాగునీటి పథకాలు చేపట్టినట్లు తెలిపారు. మరో రూ. 50 లక్షలతో పనులకు ప్రతిపాదనలు పంపామన్నారు. గ్రామంలో రైతు భరోసా కేంద్రం, నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక వసతులు ఏర్పాటు చేసి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ద్వారా కొత్త శకం పాలన మొదలయిందన్నారు. ప్రజలకు క్షేత్ర స్థాయిలో అనేక ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. రాష్ట్రంలో అమలువుతున్న సచివాలయ, రాష్ట్రంలో అమలవుతున్న పాలన చరిత్రలో మరో తరం వరకు గుర్తుండేలా ప్రజల గుండెల్లో నిలుస్తుందన్నారు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా ప్రతి ప్రభుత్వ పథకం నేరుగా అర్హులైన లబ్ధిదారులకు చేరుతున్నాయన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలతో పాటు అన్ని రంగాల్లోనూ అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా గ్రామంలోని ప్రతి గడపను సందర్శించి ప్రభుత్వ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని బుక్‌లెట్ల ద్వారా వివరిస్తూ, వారి సమస్యలను వింటూ సమస్యలు పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సురేష్, పీఆర్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి, ఈఓఆర్డీ వెంగళరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సింగరయ్య, జెడ్పీటీసీ శివాయాదవ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లచ్చిరెడ్డి , వైస్ ఎంపీపీలు చింతపల్లి సన్నీ, స్థానిక సర్పంచ్ ముండ్లపాటి పుల్లమ్మ, ఎంపీటీసీ సత్యన్నారాయణ, యార్డు వైస్ చైర్మన్ వంకాయల రమేష్, యార్డు డైరెక్టర్ రాము, గ్రామ నాయకులు ముండ్లపాటి ఆంజినేయులు, ముండ్లపాటి చిన్న రామాంజినేయులు, మకుందరావు, సచివాలయ కన్వీనర్ ముండ్లపాటి సాంబయ్య, షేక్ అబ్దుల్లా, గొల్లపల్లి వెంకటేష్, పోతిపోగు ఆదాం, దేవదానం వైఎస్సార్ సీపీ మండల నాయకులు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు, వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాత్ముని అడుగుజాడల్లో నడుద్దాం



మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నేతలు



గాంధీజీ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పిస్తున్న నేతలు



గాంధీజీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

రెంటచింతల: జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయసాధనకు కృషిచేద్దామని వైఆర్ఎస్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్, ఆర్యవైశ్య మండల మాజీ అధ్యక్షుడు ఏచూరి వెంకటసైదయ్య అన్నారు. సోమవారం మహాత్ముని వర్ధంతిని పురష్కరించుకుని స్థానిక రామాలయం సెంటర్లోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. జాతిపితగా కొనియాడబడుతున్న మహాత్ముడు బోధించిన అహింసా, శాంతి అనే సిద్ధాంతాలనే ప్రస్తుతం ప్రపంచ దేశాలు ఆచరిస్తున్నాయన్నారు. ప్రధాన రహదారి వెంబడి ఉన్న గాంధీజీ విగ్రహానికి స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షుడు కట్టమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బద్దిగం అప్పిరెడ్డి, నాళం పెదబాబు, గుంటక కాశిరెడ్డి, నాళం చినబాబు, ఎస్. శ్రీనివాసరావు, గుండా రామ్మూర్తి, ఆకుల నర్శింహారావు, యేచూరి కొండలు, గుండా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జాతి పితకు ఘన నివాళి

మాచర్ల: పట్టణంలోని మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని పలు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం పలు సంఘాల ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించి ఆయన సేవలను కొనియాడారు. గాంధీజీ వర్ధంతి కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, వాసవి సత్రాల సభ్యులు చిల్లంచర్ల సత్యనారాయణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొత్తమాసు పాండు రంగారావు, తిరివీధి వెంకట నాగేశ్వరరావు, ఓరుగంటి చెన్నకేశవరావు, ఆత్మకూరి నారాయణ, రంగా చెన్నయ్య, మారం వాసు, కజ్జం గురవయ్య, కొత్తమాసు శ్రీను, మేడం వెంకట లక్ష్మి, కంభంపాటి అనిల్, కొత్తమాసు బ్రహ్మరావు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

జాతిపితకు ఘన నివాళి

దుర్గి: భారత స్వతంత్ర సంగ్రామంలో మహాత్మాగాంధీ ముఖ్య భూమిక పోషించారని ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక వేణుగోపాల స్వామి గుడి ఆవరణలోని మహాత్మాగాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కోశాధికారి పలుచూరి నాగేశ్వరరావు, కపలవాయి సాంబశివరావు, కాసుల లక్ష్మీనారాయణ, ఓబులశెట్టి లక్ష్మీనారాయణ, కపలవాయి అనిల్, వైఎస్సార్ సీపీ నాయకులు, కటకం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

పెదకూరపాడు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బెల్లంకొండ మీరయ్య పేర్కొన్నారు. మండలంలోని 75 త్యాళ్లూరు పీహెచ్‌సీలో సోమవారం అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైద్య సేవలపై సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ డాక్టర్ ఎస్.ప్రియాంక, తహసీల్దారు క్షమారాణి, సర్పంచ్ మేకల కుమారి, రామాపురం సర్పంచ్ బిరుదల ఎలీశమ్మ పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పిడుగురాళ్ల: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. అందరూ తప్పనిసరిగా సమయ పాలనతో హాజరు కావాలని ఆయన సూచించారు.

క్రీస్తు సూక్తులు ఆచరించి తోటివారిని ప్రేమించాలి

రెంటచింతల: క్రీస్తు సూక్తులు ఆచరించి తమ ఇరుగు పొరుగు ఉన్న తోటివారిని ప్రేమించాలని సాగర్‌మాత చర్చి విచారణ సహాయ గురువులు రెవ.ఫాదర్ ఎ.తంబి(ఎస్‌సిజే) అన్నారు. కానుకమాత చర్చి 173వ మహోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం విచారణ గురువులు ఏరువ లూర్దుమర్రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పిచ్చుకల గడ్డ వద్ద నవదిన ప్రార్ధనల్లో భాగంగా నిర్వహించిన పవిత్ర సమిష్టి దివ్య పూజాబలిలో ఫాదర్ తంబి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీస్తు విశ్వాసులు ప్రతి రోజు కుటుంబ ప్రార్ధనలు చేసి కరుణమయురాలు కానుకమాత ఆశీస్సులు పొందాలన్నారు. ఈ సమిష్టి దివ్య పూజాబలిలో సహాయ గురువులు పి.స్లీవారెడ్డి, మఠకన్యలు, చర్చి పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

కరాలపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాలు

పిడుగురాళ్లరూరల్: మండలంలోని కరాలపాడు గ్రామంలో మండల పరిషత్ గ్రాంట్‌తో యాదవుల బజారులో సిమెంట్ రోడ్డు, గోదావరి పురాతన కాలం బావి మరమ్మతులు, నూతన స్టేజ్ నిర్మాణానికి మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నందూరి పుల్లారెడ్డి, సర్పంచ్ గడ్డం ననెనబివలి, మాజీ ఎంపీటీసీ ముడేల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ ముడేల కోటిరెడ్డి, కరాలపాడు పార్టీ నాయకులు ముడేల శ్రీనివాసరెడ్డి, అనుబోతుల నర్సిరెడ్డి, తంగిరాల వెంకటరామిరెడ్డి, ముడేల హనీమిరెడ్డి, సంకుల రవి, పెంటు, మాగంటి సత్యం, నెంబర్లు వెంకటేశ్వర్లు, మురళీ, శ్రీను లక్ష్మీనారాయణ, ఎస్. వెంకటేశ్వర్లు, గొల్ల మంగి రెడ్డి, చిన్న గురువారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పిడుగురాళ్ల: రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని అంజనీపురం గ్రామం వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్ఐ అమీర్ మాట్లాడుతూ మండలంలోని అంజనీపురం గ్రామానికి చెందిన మహేష్(27) రోడ్డు దాటుతుండగా దాచేపల్లి నుంచి పిడుగురాళ్ల వైపు వెళ్తున్న కారు ఢీకొని అక్కడిక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ అమీర్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

గురజాల : ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రెంటచింతల మండలం పాలువాయి గ్రామానికి చెందిన రాయపాటి సాగర్ (40) ఆర్థికం ఇబ్బందులు తట్టుకోలేక గత కొద్ది రోజులుగా మానసింగా ఇబ్బందులు పడుతున్నాడని ఈనెల 23వ తేదీన ద్విచక్రవాహనంపై ఇంటి నుంచి బయలుదేరి వెళ్లాడు. ఎంతోసేపటికి ఇంటికి రాకపోవడంతో భార్య సలోమి భర్తకు ఫోన్ చేయడంతో ఆత్మహత్య చేసుకునేందుకు గురజాలకు వచ్చినట్లు పురుగు మందు తాగుతున్నానని చెప్పడంతో వెంటనే బంధువులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి గురజాల మండలం అంబాపురం గ్రామ సమీపంలో కోల్డు స్టోరేజ్ వద్ద ఉన్నట్లు గుర్తించి ఆ ప్రాంతానికి వెళ్లి 108లో గురజాల సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స చేసి అనంతరం నరసరావుపేటకు రిఫర్ చేయగా నరసరావుపేట నుంచి గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మరణించినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు సంతానం కలరు. ఎస్ఐ అశోక్ బాబు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



వినుకొండకు వచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి

లోకేష్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతునాయక్



మేరాజోత్ హనుమంతునాయక్

మాచర్ల: రాష్ట్రంలో పాదయాత్ర చేస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడి పాదయాత్ర చేసుకోవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు మేరాజోత్ హనుమంతు నాయక్ అన్నారు. సోమవారం పల్నాడు జిల్లాలోని మాచర్ల పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పాదయాత్ర చేసుకోవటం పై ఎవరికీ అభ్యంతరం లేదని, వార్డు మెంబర్ కూడా గెలవకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. తెలుగు భాషే సరిగా రాని లోకేష్ తన ఇష్టానుసారం మాట్లడం చాలా దారుణమన్నారు. మాయమాటలు చెప్పేవారిని నమ్మే పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో లేదన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

మదర్ థెరిస్సా సమితి సేవలు అభినందనీయం



విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేస్తున్న మదర్ థెరిస్సా సేవా సమితి సభ్యులు

మాచర్ల రూరల్: మదర్ థెరిస్సా సేవా స్ఫూర్తితో పేద విద్యార్థులకు క్రీడాభివృద్ధి కోసం రూ. 15వేల విలువ చేసే సామాగ్రిని అందించడం అభినందనీయమని ఫాదర్ కొమ్మారెడ్డి సందీప్‌రెడ్డి కొనియాడారు. సోమవారం మండలంలో రాయవరం ఆర్‌సీఎం ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు మదర్ థెరిస్సా సేవా సమితి సభ్యులు రూ. 15వేల విలువైన క్రీడా సామాగ్రిని అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరమని, మానసిక, శారీరక దృఢత్వంతో పాటు స్నేహపూరిత వాతావరణాన్ని ఏర్పరుస్తోందన్నారు. విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందించిన జక్కిరెడ్డి చినపరెడ్డి, నిర్మలమేరి దంపతుల సేవా గుణం పలువురికి ఆదర్శమన్నారు. ఈ సామాగ్రి రానున్న క్రీడా పోటీలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మదర్‌థెరిస్సా సేవా సమితి అధ్యక్షులు కసిరెడ్డి శాంతిరెడ్డి అధ్యక్షత వహించగా, సీనియర్ న్యాయవాది చిలమకూరి నాగిరెడ్డి, హెచ్ఎం గాదె కిరీటిరెడ్డి, జక్కిరెడ్డి మర్రెడ్డి, కొణతం ఈశ్వరరెడ్డి, బొప్పా నాగిరెడ్డి, కాశి, గోవిందు, ఎం పాపిరెడ్డి, బాలస్వామిరెడ్డి, కోటేశ్వరరావు, హెచ్ఎం సంపత్, వై కొండలు, చంద్రయ్య, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారి ఊరేగింపు



స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

మాచవరం: మండలంలోని మోర్జంపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహా స్వామి 67వ కల్యాణ మహోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయాన్నే ఆలయ పూజారి హంసావత్ భీమా నాయక్ స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో వైభవంగా పొంజు సేవా కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్వామివారిని ఉగ్రనరసింహునిగా అలంకరించి గరుడ వాహనంపై గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. స్వామి మాలధారణ ధరించిన భక్తులు ఊరేగింపుగా ముడుపులతో దేవాలయానికి చేరుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ భక్త భజన బృందం వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు విశేషంగా తరలివచ్చారు. విచ్చేసిన భక్తులతో గ్రామ పురవీధులు జనంతో కిటకిటలాడాయి. నేడు (మంగళవారం) స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సత్కారం



సన్మాన సభలో పలువురిని సన్మానిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

మాచర్ల: పల్నాడులోని నూతనంగా ఎంపికైన మాచర్ల, పిడుగురాళ్ళ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొత్తమాసు పాండురంగారావు, వంకాయల రమేష్, డైరెక్టర్‌లు ఆత్మనారాయణ, గోళ్ళ వెంకట బాల జనార్ధనరావు, పంతంగి అమర్, చీడెళ్ళ కృష్ణలను వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. సోమవారం కోదండ రామాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఆర్యవైశ్యులుగా మాచర్ల, పిడుగురాళ్ళ మార్కెట్ యార్డులో ప్రాతినిధ్యం పొందిన సభ్యులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావులు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులకు పలు అవకాశాలు కల్పిస్తూ జే జేలు పలకటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మాచర్ల, పిడుగురాళ్ళ కమిటీలో నూతనంగా ఎంపికైన ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరివీధి వెంకట నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ మేడం నాగేశ్వరరావు, కౌన్సిలర్ పోలా శ్రీను, చిల్లంచర్ల సత్యం, మేడా వెంకటలక్ష్మి, జెవికెఎస్ ప్రసాద్, పందిరి నరసింహారావు, నాగార్జున, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్ కు గురైన బాలుడు చికిత్సపొందుతూ మృతి

నకరికల్లు: విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందిన బాలుడు కుటుంబానికి తగిన పరిహారం అందజేసి ఆదుకోవాలని హ్యూమన్‌రైట్స్ అసోసియేషన్ నాయకులు పి.కృపాసత్యం డిమాండ్ చేశారు. నకరికల్లుకు చెందిన సీహెచ్.గౌతంబాబు(8) ఈనెల 18వతేదీన విద్యుత్‌షాక్‌కు గురై చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందాడు. బాధిత కుటుంబీకుల ఆధ్వర్యంలో స్థానిక అద్దంకి-నార్కట్‌పల్లి రాష్ట్ర రహదారిపై సోమవారం ధర్నా చేపట్టారు. విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగిందని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే బాలుడు విద్యుత్‌షాక్‌కు గురయ్యాడని మండిపడ్డారు. ప్రమాదం జరిగి 10 రోజుల పైగా గడుస్తున్నా ఆశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్‌శాఖ అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి రూ. 20 లక్షల పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ధర్నాతో రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ పి.సురేష్ ధర్నా ప్రాంతానికి చేరుకున్నారు. బాధితులతో మాట్లాడారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని చెప్పడంతో ధర్నా విరమించారు. అనంతరం తహశీల్దార్ ఎస్.సురేష్, ఎస్ఐ సురేష్‌లు బాధితులతో చర్చలు జరిపారు.